సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
శనివారం 29-3-2025
సంపుటి: 21 సంచిక: 4
పేజీలు: 8 వెల: రూ.1

ఉగాది శుభాకాంక్షలు
కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,ప్రజా ప్రతినిధులకు, రైతు సోదరులకు, బంధుమిత్రులకు,శ్రేయోభిలాషులకు, శ్రీకాకుళం జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు
దేశిల్ల గోవిందమల్లిబాబు
మాజీ కౌన్సిలర్, శ్రీకాకుళం పట్టణ కాంగ్రెస్ నాయకులు

## హీటెక్కిన ఆంధ్రప్రదేశ్..!

- 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు -



**విజయవాడ:** వడగాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారెత్తాయి. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 డిగ్రీల వరకూ ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు ఐఎండీ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

* ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత
* ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు
* కర్నూలు జిల్లా కొసిగి, **శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీలు**
* అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి, నెల్లూరులో 40 డిగ్రీలు
* చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు.

# కార్పొరేట్ దెబ్బ.. సిక్కోలు అబ్బా!

- షాపింగ్ మాల్స్ జోరుతో సంప్రదాయ వ్యాపారం వెలవెల
- దెబ్బతింటున్న వస్త్ర, వ్యాపార, హోటల్ రంగాలు
- తగ్గిన రోజువారీ టర్నోవర్.. పెరిగిన అద్దెలు
- నగరంలో వరుసగా మూతపడుతున్న షాపులు



ఈ నెలాఖరుతో మూతపడనున్న హ్యాపీ షాపింగ్‌మాల్

శ్రీకాకుళం మారిపోయింది.. ఎంతలా అంటే ఉదయం నుంచి రాత్రి ఏడు గంటల వరకు ఏ సమయంలోనైనా టూవీలర్ వేసుకొని రోడ్డు మీదకు రాలేనంతగా.

నిజంగా శ్రీకాకుళం మారిపోయింది.. ఎంతగా అంటే టాటాలు, అదానీలు, అంబానీలు షోరూమ్‌లు పెట్టేటంతగా..

అబ్బో.. శ్రీకాకుళం చాలా మారిపోయింది.. ఎంతలా అంటే.. తరతరాలుగా ఇక్కడ సంప్రదాయ వ్యాపారులుగా ఉన్నవారెవరూ వ్యాపారం చేయలేనంతగా..

ఇప్పటికీ ఎవరైనా శ్రీకాకుళం వెనుకబడిన నగరమంటే చెప్పు తీసుకు కొట్టండి. పాలకొండ రోడ్డులో ఉన్న తనిష్క్, ఖజానా బంగారం షాపులను చూపించండి. అదే రోడ్డులో వెలసిన బ్రాండెడ్ బట్టల షాపులు చూపించండి.

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అవును శ్రీకాకుళం మారిపోయింది.. ఎంతలా అంటే ఇక్కడ పుట్టి పెరిగినవాడు వ్యాపారం చేయలేనంతగా. ఒకప్పుడు ఉగాదికి పిసరెత్తు బంగారమైనా కొనాలని సిక్కోలు వ్యాపారి వైపు గ్రామాలన్నీ పరుగులు తీసేవి. ఇప్పుడు పిసరే కాదు.. పరుసవేది విద్య తెలిసిన మేం మాత్రమే బంగారం అమ్మగలమని పెట్టుబడిదారులు ఇస్తున్న... కాదు కాదు ఇస్తున్నామని

- మిగతా లోపలి పేజీలో

మా కస్టమర్లకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు
క్రాంతినాయుడు జ్యూయలరీ
బంగారం, వెండి నగల వ్యాపారం
కొల్లావారి వీధి, శ్రీకాకుళం
సెల్: 99491 91730

కస్టమర్ దేవుళ్లకు ఉగాది శుభాకాంక్షలతో
తేది 30.03.2025 ఆదివారం
నుంచి సాయంత్రం వేళల్లో
టిఫిన్స్ సెక్షన్
నూతనంగా ప్రారంభం
Hotel New
BLUE EARTH
The Pearl
Multi Cuisine Restaurant & Function Halls
Opp: Forest Office,
Day & Nigth Jn., Srikakulam

మా కస్టమర్లకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు
ఆదిత్య స్వీట్స్ & బేకరీ
క్రిష్ణ మెడికల్ సెంటర్ ఎదురుగా, కె.ఆర్.స్టేడియం దగ్గర మరియు రిమ్స్ హాస్పిటల్ జంక్షన్, బలగ, శ్రీకాకుళం
సెల్: 96038 24680

హృదయపూర్వక శుభాకాంక్షలు
సోషల్ సర్వీస్ చేసే వ్యక్తిగా డాక్టరేట్ పొందడానికి శ్రీకాకుళం జిల్లా తరఫున ఎంపికై,
ఈ నెల 31న విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో డాక్టరేట్ అందుకోనున్న సందర్భంగానూ,
అలాగే 10.4.2025న శబరిమలలో పరశురామ పురస్కారం అందుకోనున్న
శ్రీకాకుళం వాసి శ్రీ బస్వా శ్రీనివాసరెడ్డి గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
తెన్నేటి సునీల్‌శర్మ
స్థానాచార్యులు మరియు ప్రధానార్చకులు,
శ్రీ దుర్గామహాలక్ష్మి దేవాలయం, బాకర్‌సాహెబ్‌పేట.

మా కస్టమర్లకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు
సరికొత్త బంగారం, వెండి ఆభరణాలకై సంప్రదించండి
సరికొత్త డిజైన్లు నమ్మకం, నాణ్యత మా ప్రత్యేకత తక్కువ తరుగుతో..
ఉగాది శుభాకాంక్షలు
కామేశ్వరి కాంతి జ్యూయలరీ
కొల్లావారి వీధి, శ్రీకాకుళం
ఫోన్: 08942-222126, సెల్: 98481 11846
916 KDM హాల్ మార్క్ ఆభరణాలు రెడీగా లభించును.
పేర్ల నరసింగరావు
పేర్ల శ్రీకాంత్

ఉగాది శుభాకాంక్షలు
30 నిమిషాల బ్లీచింగ్
ప్లాస్మా ఆర్క్ మిషన్ విధానం
భారతదేశంలో మొదటిసారిగా
ఇప్పుడు పలాస పట్టణంలో మాత్రమే
RVG
Composite & Endo motor
Apex Locator
Ultrasonic Scaler
Advanced Cautery
డాక్టర్ బత్తిని క్రాంతి కుమార్
SV DENT CARE
SKIN CARE CENTER
SKIN HAIR LASER AESSTHETICS
ఆంధ్రాబ్యాంకు రోడ్డుకు ఎదురుగా,
సెకండ్ బ్రాంచ్, ఆర్.కె.పోలీస్ కాలనీ, కాశీబుగ్గ
సెల్: 94932 49935

సంచలన సాయంకాల పత్రిక
'సత్యం'కు
20వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
20 YEARS ANNIVERSARY
బ్రహ్మాజీ సిల్వర్ పేలస్
92905 95949
హోల్‌సేల్ ధరలకే సిల్వర్ ఆర్నమెంట్లు
స్పెషల్ డిస్కౌంట్ కలదు
జీటీ రోడ్డు, వీనస్ హోటల్ ఎదురుగా, శ్రీకాకుళం

మా వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్న మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలతో
10 వ వార్షికోత్సవ మరియు ఉగాది శుభాకాంక్షలు
కృష్ణా గోల్డ్
బంగారం, వెండి నగల వ్యాపారం
పెద్దమార్కెట్ వీధి, శ్రీకాకుళం
91.6 హాల్‌మార్క్ ఆభరణములు మా ప్రత్యేకత
బరాటం సత్యనారాయణ (సతీష్)
సెల్: 9908696372

మా సహచర ఇంజినీర్లకు, మా శ్రేయోభిలాషులకు, హర్షవల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులకు, మా కస్టమర్లకు, బంధుమిత్రులకు
ఉగాది శుభాకాంక్షలు
HARIKA
Constructions & Consultants
Er. K.N.S.V. ప్రసాద్ (హారిక ప్రసాద్) గారు
MD: హారిక కన్‌స్ట్రక్షన్స్ & కన్సల్టెంట్స్
గాంధీనగర్, సానావీధి, శ్రీకాకుళం

• ఎడిటోరియల్

## కొత్త వర్సిటీలు సరే.. ఉన్నవాటి సంగతేమిటి?

ఇప్పుడున్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు దిక్కు లేదు గానీ విదేశీ వర్సిటీని తెస్తున్నామని గొప్పగా చెప్పుకొంటున్నారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్. ఇప్పటికే ఉన్న వర్సిటీలను ఎలా బతికించాలన్న కార్యాచరణ ప్రకటించలేదు. వాటిలో టీచింగ్, రీసెర్చ్ ఎలా ఉన్నాయో మాట్లాడటం లేదు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన మంత్రి లోకేష్.. ప్రవచనాలు బోధించే చాగంటి కోటేశ్వరరావును విద్యార్థులకు నైతికత విలువలు పెంపొందించే సలహాదారుగా నియమించారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ముందుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధిలో దూసుకుపోతున్నారు. విద్యారంగంలో నిష్ణాతులైనవారితో విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేయడంతో పాటు చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 550 కోట్లు కేటాయించారు. గత పదేళ్లుగా దేశంలోని విశ్వవిద్యాలయాల్లో చలనం లేకుండా పోయింది. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విశ్వవిద్యాలయ పరీక్షల విధానంలో కూడా సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత విద్యావిధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఏపీఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్డ్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఉన్నత విద్యాధికారులు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వాటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా ప్రభుత్వ వర్సిటీల్లో అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేటు వర్సిటీల్లో జూన్‌లోనే అడ్మిషన్లు ముగిస్తే.. ప్రభుత్వ వర్సిటీల్లో సెప్టెంబర్ వచ్చినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030 నాటికి దేశంలో 80 శాతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలే ఉంటాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చాలా ఇంజనీరింగ్ కళాశాలలను ముప్పై శాతం సీట్లయినా భర్తీ కాక మూసివేశారు. డిప్లొమా విద్యాసంస్థల్లో 35 శాతం అడ్మిషన్లు మాత్రమే జరిగాయంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వర్సిటీలకు మరింత స్వేచ్ఛ ఇచ్చినప్పుడే ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో నాణ్యత మెరుగుపడుతుంది. అంతర్జాతీయ విద్యా సంస్థలతో పోటీ పడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలి. దేశంలో ఉన్నత విద్యా రంగానికి నిధుల కేటాయింపు చాలా తక్కువగా ఉంది. విద్యారంగానికి దశాబ్దం క్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అధ్యాపకులు లేకుండానే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేటు కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుందో గ్రహించకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థి సెంట్రిక్ విధానాలు ప్రస్తుతం అవసరం. ఓపెన్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయడంతో పాటు కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కొత్తగా ప్రవేశపెడుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలను అధ్యాపకులకు బోధించడానికి అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు. వీటిపై అధ్యాపకులు నైపుణ్యత పెంచుకొని బోధిస్తే ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చు. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడమే. ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలతో నైపుణ్యం లేని సమాజాన్ని తయారుచేసే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుంది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, విద్యారంగ నిష్ణాతులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు లేని, అధ్యాపకుల్లో బోధన సామర్థ్యాలు లేని దుస్థితిని నివారించాలి. యాభై సంవత్సరాల ముందు వెలసిన విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ స్టాఫ్ కాలేజీలు మూతపడి దశాబ్దం అవుతుంది. వాటిని తెరిపించాలి. రిఫ్రెషర్ కోర్సులు, ఓరియెంటేషన్, స్టాఫ్ డెవలప్మెంట్ కోర్సులను అనియత విద్య లాగా టీవీలు, కంప్యూటర్లలో బోధిస్తున్నారు.. విద్యాలయాలంటే బిల్డింగులు, స్థలాలు కాదు, అధ్యాపకులు లేకుండా విశ్వవిద్యాలయాలు ఎలా నడుపుతారో బోధపడటం లేదు. ఈ పరిస్థితిలో మార్పు తెస్తే కొత్త వర్సిటీలు ప్రారంభించడానికి కంటే మంచి ఫలితాలు లభిస్తాయి.

### తెలుగువారి ఉన్నతిని చాటింది
## తెలుగుదేశం పార్టీ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

తెలుగు వారి గొప్పతనం, తెలుగుజాతి మహోన్నత స్థానం ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే పార్టీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గొప్పతనమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్ప పేట గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాని ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి అన్ని వర్గాల వారికి మహోన్నతస్థాయికి తీసుకువెళ్లే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ తెలుగుదేశం పార్టీ ఒక సమన్నత స్థానం పొందిందని ఎన్నటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అటువంటి పార్టీలో తామంతా ఉండడం ఎంతో పుణ్యమన్నారు. సాధారణ గ్రామీణ ప్రాంతంలో పుట్టిన తనలాంటి ఎందరికో రాజకీయ జీవితం ప్రసాదించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అంతేకాకుండా మన జిల్లాకు చెందిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్రమంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్నారన్నారు. ఒక ఎస్సీ మహిళ ప్రతిభ భారతిని స్పీకర్‌గా, ఎస్సీకి చెందిన బాలయోగిని పార్లమెంటరీ స్పీకర్‌గా, గతంలో కిమిడి కళా వెంకట్రావుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మహోన్నత స్థానాలు కల్పించిన గొప్ప పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అందువల్ల ప్రతి కార్యకర్త తన జీవితాంతం పార్టీలో కొనసాగాలన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులకు సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## అన్నదానంలోనే అమితానందం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎన్నిధానాలు చేసినా, అన్నదానంలోనే అమితానందమని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్ శనివారం అన్నారు. స్థానిక గొంటి వీధి నిరాశ్రయుల భవనంలో శనివారం అల్పాహారణ వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నైట్ షెల్టర్‌లో ఉండే పేదవారికి దాత పొడుగుచరణ్ అందించిన సహకారంతో అన్న వితరణ చేపట్టామని, వీరికి సత్య సాయి సేవ ప్రసాదం మధ్యాహ్నం అందిస్తున్నారని, ఉదయం, రాత్రి వేళలో ఆహారం ఉండదని, మధ్యాహ్నం భోజనాన్ని కొంత మిగిలిస్తూ అదే భుజిస్తున్నారన్నారు. వారానికి రెండు, మూడు రోజులు లైన్స్‌మార్కెటింగ్ ఛైర్‌పర్సన్ ఉర్లం శివతేజ బృందం పలు వేడుకలలో భాగంగా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పూర్వపు కార్యదర్శి టెక్కం రామ్‌గోపాల్, పెద్దపాడు సేవకులు బొట్ట సాయికుమార్, డాక్టర్ పైడి ప్రదీప్, నేటిదాత పొడుగు చరణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆనందమోహన్‌కు ఉగాది పురస్కారం

(సత్యంన్యూస్, పొందూరు)




స్థానిక నవతా గ్రంథాలయం 26వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో ఎ.పి.జెన్కో పూర్వ సంచాలకులు బాసా ఆనందం మోహనరావుకు ఉగాది పురస్కారాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు పమ్మిన కూర్మారావు, ఆట్ల మణిభూషణ రావు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6గంటలకు గ్రంథాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆట్ల మల్లిఖార్జునరావు, సర్పంచ్ రేగిడి లక్ష్మి, విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు కె.వి.రమణారావు తదితర ప్రముఖులు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని భావించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశాల మేరకు పట్టణ రెండో డివిజన్ ఆడివారంపేటలో డివిజన్ ఇంచార్జి అక్కేన రాజారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డివిజన్ ఇంచార్జి రాజారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పీఎంజే బాబు మాట్లాడుతూ 1982 మార్చి 29 తేదీన ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించారన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రత, పేదవారికి పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి శివ, నాగేష్, జగన్, రమణ, రాకోటి రమణ, తారక, నాని, భాస్కర్, సంతు, శ్యామల, రమణమ్మ, సత్యవతి జీవరత్నం, హరీష్, లక్ష్మీలు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్ నైరా పంచాయతీ వెంకటాపురం గ్రామంలో ఐటీడీపి నియోజకవర్గం ఛాంపియన్ బలివాడ వరప్రసాద్‌కు వైకాపా నుంచి టీడీపీకి వచ్చిన నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొండు జగపతి, టీడీపీ నైరా పంచాయతీ అధ్యక్షులు కర్రి కృష్ణ మోహన్, సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్, బైరివానిపేట సర్పంచ్ భైరి నరేష్, వెంకటాపురం టీడీపీ నాయకులు అరవల అనిల్‌కుమార్, బొబ్బది రంజిత్, బొబ్బది రమణ బాబు, పాలిన రమణ, పొన్నాన అప్పన్న, నక్క కృష్ణ, పొన్నాన నీలకంఠం, బగ్గు నీలయ్య, బొబ్బది సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. – సత్యంన్యూస్, శ్రీకాకుళం






# కొన్ని నవ్వుల కోసం!

**నటీనటులు:** నితిన్-శ్రీలీల-దేవ్ దత్త నాగె-రాజేంద్ర ప్రసాద్-షైన్ టామ్ చాకో- వెన్నెల కిషోర్-సిజ్జు-శుభలేఖ సుధాకర్ తదితరులు
**సంగీతం:** జి.వి.ప్రకాష్ కుమార్
**ఛాయాగ్రహణం:** సాయి శ్రీరామ్
**నిర్మాతలు:** రవిశంకర్ యలమంచిలి-నవీన్ ఎర్నేని
**రచన-దర్శకత్వం:** వెంకీ కుడుముల

'భీష్మ' చిత్రంతో మెప్పించిన జోడీ నితిన్-వెంకీ కుడుముల. మళ్లీ వీరి కలయికలో తెరకెక్కిన చిత్రం.. రాబిన్ హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రం.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

**కథ:** రామ్ (నితిన్) ఒక అనాథ. తాను ఉంటున్న అనాథ శరణాలయానికి డబ్బుల సమస్య రావడంతో చిన్నతనంలోనే దొంగతనాలు చేయడం మొదలుపెడతాడు. బడా బాబుల ఇళ్లలో డబ్బులు దోచుకుని తన లాంటి అనాథల కడుపు నింపుతుంటాడు. దీంతో తన పేరు రాబిన్ హుడ్ గా మారుతుంది. ఐతే విక్టర్ (షైన్ టామ్ చాకో) అనే పోలీస్ అధికారి తన మీద స్పెషల్ ఫోకస్ పెట్టడంతో రాబిన్ హుడ్ అప్రమత్తం అవుతాడు. కొన్నాళ్లు దొంగతనాలు మానేసి.. సెక్యూరిటీ ఏజెంట్ పనికి కుదురుతాడు. ఆస్ట్రేలియాలో ఒక పెద్ద కంపెనీ యజమాని తనయురాలైన నీరా వాసుదేవ్ (శ్రీలీల) ఇండియాకు వచ్చి వెళ్తుంటే.. ఆమె రక్షణ బాధ్యతలను రాబిన్ హుడ్ చేపడతాడు. ఐతే ఆమెను పనిగట్టుకుని రుద్రకొండ అనే ఊరికి రప్పిస్తుంది ఒక డాన్ గ్యాంగ్. మరి ఆ గ్యాంగ్ లక్ష్యం ఏంటి.. వారి నుంచి రాబిన్ హుడ్ ఆమెను కాపాడాడా.. ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**నటీనటులు:**

నితిన్ రాబిన్ హుడ్ పాత్రకు సరిపోయాడు. ఎప్పట్లాగే తన లుక్ బావుంది. వయసు పెరుగుతున్నా ఇంకా యూత్ ఫుల్ గా కనిపిస్తున్నాడు. నితిన్ ఎక్కువ హడావిడి పడకుండా కూల్ గా నటించాడు. శ్రీలీల తన గ్లామర్ తో ఆకట్టుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ తరహాలో తెలివి తక్కువ అమ్మాయి పాత్రలో కనిపించిన శ్రీలీల కామెడీ బాగానే చేసింది. అంతకు మించి విశేషంగా చెప్పుకునేలా తన పాత్ర.. నటన లేవు. విలన్ పాత్రలో దేవ్ దత్తా సాగే చూడ్డానికి భయం గొల్పేలా కనిపించాడు. తన పెర్ఫార్మెన్స్ ఒకే. మలయాళ నటుడు లాల్ ముఖ్య పాత్రలో రాణించాడు. వెన్నెల కిషోర్.. రాజేంద్ర ప్రసాద్ బాగానే నవ్వించారు. డేవిడ్ వార్నర్ క్యామియో బావుంది. మిగతా ఆర్టిస్టులు మామూలే.

**కథనం-విశ్లేషణ:**

ఛలో.. భీష్మ చిత్రాలతో రచయితగా-దర్శకుడిగా బలమైన ముద్రే వేశాడు యువ దర్శకుడు వెంకీ కుడుముల. ఆ రెండు చిత్రాలకు ప్రధాన ఆకర్షణ ఎంటర్టైన్మెంటే. తన గురువు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్టయిల్లోనే వన్ లైనర్స్.. పంచు డైలాగులతో సటిల్ గా కామెడీ పండిస్తూనే మరోవైపు స్టోరీల్లో చిన్న చిన్న ట్విస్టులతో ప్రేక్షకులను మెప్పించాడు వెంకీ. 'రాబిన్ హుడ్' ప్రోమోలు చూసినా కామెడీకి ఢోకా లేనట్లే కనిపించింది. ఇక ఈ సినిమా ప్రమోషనల్ వీడియోల్లో ఫన్ చూస్తే సినిమాలో ఇంకెంత వినోదం ఉంటుందో అనుకున్నారు ప్రేక్షకులు. ఐతే కామెడీ పరంగా 'రాబిన్ హుడ్' నిరాశ పరచని సినిమానే. మరీ పేలిపోయే కామెడీ అని చెప్పలేం కానీ.. ప్రేక్షకులు అక్కడక్కడా బాగానే నవ్వుకుంటారు. కానీ కేవలం కామెడీ మీదే ఆధారపడి సినిమాలు నడవవు కదా? కథలో విషయం ఉండాలి. కొత్త సీన్లు పడాలి. అక్కడే 'రాబిన్ హుడ్' నిరాశ పరుస్తుంది. కామెడీ మీదే ఫోకస్ పెట్టిన వెంకీ.. కథ పరంగా ఎన్నో సినిమాల్లో చూసిన రొటీన్ టెంప్లేట్ ఫాలో అయిపోవడంతో ఆ విషయంలో నిరాశ తప్పదు. సినిమా ఏదో అలా టైంపాస్ అయితే అయిపోతుంది కానీ.. బలమైన ఇంపాక్ట్ వేయలేకపోయింది. కామెడీ కోసం ఒకసారి చూడ్డానికి మాత్రం ఢోకా లేని సినిమా ఇది.

'రాబిన్ హుడ్'లో హీరోయిన్ ఒక పది రోజులు ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు వచ్చి వెళ్లాలనుకుంటుంది. కానీ ఆమె సెక్యూరిటీ గురించి తండ్రికి భయం ఉంటుంది. అప్పుడతడి అసిస్టెంట్ ఆమె సెక్యూరిటీ చూసుకునే బాధ్యతను ఒక ఏజెన్సీకి అప్పగించాలనుకుంటాడు. దీని కోసం గూగుల్‌ను ఆశ్రయిస్తాడు. అందులో 'నంబర్ వన్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇన్ ఇండియా' అని కొడితే.. అక్కడ కనిపించే కంపెనీకి వెంటనే లక్ష డాలర్లు పంపి వెంటనే డీల్ ఓకే చేసేస్తాడు. ఇంతకీ అతను డీల్ కంపెనీ పేరేంటో తెలుసా? 'నంబర్ వన్ సెక్యూరిటీ ఏజెన్సీ'. దానికో డొక్కు ఆఫీస్. అందులో నలుగురు ముసలి సెక్యూరిటీ గార్డులు ఉంటారు. ఐతే లాజిక్స్ ప్రకారం చూస్తే ఒక బిలియనీర్ కూతురి సెక్యూరిటీ బాధ్యతను ఇలా అప్పగించడం సిల్లీగా అనిపించొచ్చు. కానీ ఈ సీన్ తెరపై చూసినపుడు ఫన్నీగా అనిపిస్తుంది. నవ్వుకుంటాం. 'రాబిన్ హుడ్'లో ఇలా ఇల్లాజికల్ గా అనిపించే.. 'క్రింజ్' ఫీల్ కలిగించే కామెడీ సీన్లు-డైలాగులు చాలానే ఉన్నాయి. అయినా సరే అవి నవ్విస్తాయి. టైంపాస్ చేయిస్తాయి. సినిమాకు ఆకర్షణ కామెడీయే.

కామెడీ ప్రధానంగా సాగే సినిమాల్లో కథ గురించి ఎక్కువ ఆశించలేం. కానీ ఎంతో కొంత అయినా అది ఎంగేజ్ చేయాలి. ఈ విషయంలో 'రాబిన్ హుడ్' మరీ లైట్ అనిపిస్తుంది. ఒక ఊరిని చెరబట్టే విలన్.. ఫారిన్ నుంచి వచ్చి అతడి వలలో చిక్కునే హీరోయిన్.. ఆమెకు రక్షకుడిగా మారే హీరో.. ఇలా ఒక రొటీన్ టెంప్లేట్లో సాగిపోతాయి ఇందులో పాత్రలు. హీరో-విలన్ ఎత్తులు పైఎత్తులు అన్నీ కూడా సాధారణంగా అనిపిస్తాయి. ప్రథమార్ధంలో కామెడీ ప్రధానంగా సాగే సీన్ల వరకు 'రాబిన్ హుడ్' బాగానే ఎంగేజ్ చేస్తుంది. కానీ విలన్ పాత్ర పరిచయం దగ్గర్నుంచి ఒక మూస ధోరణిలో సాగుతుంది. విలన్ చేసే గంజాయి వ్యాపారం తాలూకు వ్యవహారం కూడా ఏమంత ఆసక్తి రేకెత్తించదు. హీరో హీరోయిన్లు విలన్ ఊరిలో అడుగు పెట్టే దగ్గర్నుంచి 'రాబిన్ హుడ్' గ్రాఫ్ తగ్గుతూ వెళ్తుంది. విలన్.. తన గ్యాంగును లుక్స్ పరంగా భయంకరంగా చూపించారు కానీ.. వాళ్ల క్యారెక్టర్లు సిల్లీగా అనిపిస్తాయి. ఎక్కడా సీరియస్ గా తీసుకోలేని విధంగా విలేజ్ ఎపిసోడ్స్ నడుస్తాయి. ఐతే మధ్య మధ్యలో రాజేంద్ర ప్రసాద్-వెన్నెల కిషోర్‌లను రంగంలోకి దించి కామెడీ డోస్ ఇవ్వడం ద్వారా సినిమా మరీ బోర్ కొట్టకుండా చూసుకున్నాడు దర్శకుడు. 'అదిదా సర్ప్రైజు' పాట యువతకు ఆకట్టుకుంటుంది. ఆఖర్లో డేవిడ్ వార్నర్ వచ్చి కొంత హుషారు తెచ్చాడు. కేవలం కామెడీ కోసమే అయితే 'రాబిన్ హుడ్'పై ఒక లుక్ వేయొచ్చు. అంతకుమించి ఆశిస్తే కష్టమే.

– తుపాకి.కామ్ సౌజన్యంతో...

**సాంకేతిక వర్గం:**

'రాబిన్ హుడ్'కు సాంకేతిక హంగులు బాగానే కుదిరాయి. జీవీ ప్రకాష్ కుమార్ పాటల్లో ఇదిదా సర్ప్రైజ్ ఆకట్టుకుంటుంది. మిగతా పాటలు పర్వాలేదు. నేపథ్య సంగీతం హుషారుగా సాగింది. సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం కలర్ ఫుల్‌గా సాగింది. సినిమాలో నిర్మాణ విలువలకు ఢోకా లేదు. రిచ్ గా తెరకెక్కింది. దర్శకుడు వెంకీ కుడుముల గత చిత్రాలతో పోలిస్తే కథ మీద ఫోకస్ తగ్గించినట్లు అనిపిస్తుంది. కామెడీ మాత్రం బాగానే డీల్ చేశాడు. తన వన్ లైనర్స్ ఆకట్టుకుంటాయి. కథలో బలం ఉంటే 'ఛలో'.. 'భీష్మ' చిత్రాలకు దీటుగా 'రాబిన్ హుడ్' నిలిచేది. రచయితగా.. దర్శకుడిగా వెంకీకి ఓ మోస్తరు మార్కులు పడతాయి.

# ఉగాది వేళ శుభాలు కలగాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారి ఉగాది పండుగ వేళ జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమాదరాలతో కొత్త వసంతం అందరికీ కోటి సంతోషాలను తీసుకురావాలని, సుఖ శాంతులు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఉగాది వేళ ..రాష్ట్ర ప్రగతి వ్యవసాయదారుల జీవితాల్లో ఉన్నతిని తాను మరింతగా ఆకాంక్షిస్తున్నానని, అందరి ఆకాంక్షలకు దర్పణం పట్టే విధంగా, ప్రతిఫలించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ఆంధ్రావనిలో వ్యవసాయదారుల జీవితాలలో మార్పు కోరి ఈ ఏడాది సాగు నీటికి ఏ లోటూ రానివ్వక పంటలు బాగా పండే విధంగా సంబంధిత వర్గాలకు తోడ్పాటు అందివ్వడమే ధ్యేయంగా ఉన్నామన్నారు. ప్రకృతి ఏడాది శుభాన్ని చేకూర్చే విధమైన వర్షాలు కురవాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండి భోగభాగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.



శ్రీకాకుళం నగర కార్పొరేషన్ 17వ డివిజన్ ఇన్‌చార్జ్ బస్వా రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో 17వ డివిజన్ రెడ్డికవీధిలో తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**– సత్యంన్యూస్, శ్రీకాకుళం**



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమదాలవలస మునిసిపాలిటి పరిధిలోగల 13వ వార్డ్ ఇన్‌చార్జ్, స్టేట్ లీగల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయుకులు కూన అప్పలనాయుడుతోపాటు పలువురు కార్యకర్తలున్నారు.

**– సత్యంన్యూస్, ఆమదాలవలస**

# సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం కల్పించాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



మత్స్యకార మైనర్ విద్యార్థులను జూన్ నెలలో సప్లిమెంటరీ పరీక్షలు అవకాశం కల్పిస్తామని ఉన్నతాధికారులు భరోసా ఇవ్వాలని, లేని పక్షంలో దశల వారీ ఆందోళన తప్పదని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈమేరకు శనివారం కుప్పిలి ఏపీ మోడల్‌స్కూల్‌లో డిబార్ అయిన విద్యార్థుల కుటుంబాలను వారు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ మొదటి తరంగా విద్యకు దగ్గరైన మత్స్యకార విద్యార్థులు మైనర్ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి బెదిరించి అక్రమంగా డిబార్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమంగా డిబార్ చేయబడిన విద్యార్థులకు జూన్‌నెలలో సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సస్పెండ్ సక్రమం అయినప్పుడు విద్యార్థులు డిబార్ సక్రమం ఎలా అవుతుందో ఉన్నతాధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధుల బృందం కలిసి డిబార్ గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. తమ పిల్లల్ని అన్యాయంగా ఇరికించారని, తమ పిల్లలు బాగా చదివే పిల్లలు తప్ప స్లిప్స్ రాసేవారు కాదన్నారు. కావాలనే కుప్పిలి గ్రామంపై కక్షగట్టి ఇలా చేశారన్నారు. తమ పిల్లలతో బలవంతంగా లెటర్ రాయించారని, దీనికి కారణం అడగగా మీరు లెటర్ రాస్తే తర్వాత పరీక్షలకు మీకు అవకాశం కల్పిస్తామని మభ్యపెట్టారన్నారు. అభంశుభం తెలియని తమ పిల్లలకు అన్యాయం చేశారని వాపోయారు. ఈ సమస్య నుండి తమకు న్యాయం చేయాలని, జూన్‌లో సప్లిమెంటరీ పరీక్షలు అవకాశం కల్పించే విధంగా చూడాలని కోరారు. డిబార్ చేయబడిన విద్యార్థులను విచారించగా అలుపాన నవీన్, అలుపాన రవణ, అలుపాన చంద్రశేఖర్, ఉల్లన హేమచంద్రర్ నడిమింటి మోహిత్‌లు స్లిప్ దొరకలేదని, తాము స్లిప్స్ అసలు రాయలేదని అసలు స్లిప్‌లో ఉన్న ప్రశ్నలకి సమాధానాలు లేవని చెప్పారన్నారు. ఆ స్లిప్స్‌కి, తమకు ఏ రకమైన సంబంధం లేదని చెప్పిన వినిపించుకోకుండా వారితో తీసుకువచ్చిన స్లిప్స్ తమ చేతిలో పెట్టి వేరే స్క్వాడ్‌కు బుక్ చేశారన్నారు. ఎవరో వేసిన స్లిప్ తీసి ఇచ్చినందుకు తమను అన్యాయంగా ఇరికించారన్నారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో మత్స్యకార విద్యార్థులకు అండగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జగన్నాథరావు మత్స్యకారసంఘం నాయకులు ఫల్గుణరాజు, కులనిర్మూలన పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క కృష్ణయ్య సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, మానవ హక్కుల వేదిక నాయకులు టీవీ సురేష్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం టీడీపీతోనే మొదలైంది



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రజా సంక్షేమం అంతా తెలుగుదేశం పార్టీ హయాంలోనే మొదలైందని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అరసవిల్లిలో స్వగృహంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ ఆస్తులు పోయిన, జైలుకు వెళ్లిన తెలుగుదేశంపార్టీలో ఉంటూ ఎనలేని సేవలు చేస్తున్న కార్యకర్తలు అందరికీ పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్, రేషన్, గృహ పథకాలు, ఆడవాళ్ళకి ఆస్తిలో సమాన హక్కు ఎన్నో పథకాలు ఇచ్చి ఆయన మనల్ని ముందుకు తీసుకు వెళ్లారన్నారు. ఆయన చేపట్టిన పథకాలు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు కొనసాగించడం ఆనందదాయకమన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్నం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలేవంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో మార్చి 29న తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ ప్రకటించారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారన్నారు. నాటి నుంచి నేటివరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగుప్రజల సేవలో నిమగ్నమైందన్నారు. ఇకముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను దుస్సాలవతో సత్కరించారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫలించిన నారాయణ మంత్రం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఓబీసీ సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘ నాయకులు ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పిలుపు మేరకు ఢిల్లీ వెళ్లారు. అందరూ అంగీకరించకపోయిన కుల నాయకుల గ్రూపులు తెలిసిందే. అయితే ఢిల్లీలో ఉన్న బాధ్యత గల పెద్దాయన ఒకే ఒక్క దరఖాస్తు అందరూ ఐకమత్యంగా అందజేయమని సూచించారు. ఓబీసీ సాధన కంటే క్లిష్టమైన ఐకమత్యం కోసం రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరు సంతకం చేసి మెమోరాండం సమర్పించాలని అందరూ ఒకరి మొహం ఒకరు చూసుకునే పరిస్థితుల్లో 63–79 సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జయప్రకాష్ నారాయణ (జయబాబు)ని నిర్ణయం తీసుకోమని సూచించారు. అందరికీ ఆమోదయోగ్యమైన నాయకునిగా జయబాబును సూచించడంతో ఆయన నారాయణ మంత్రం ఉపయోగించి ఓబీసీ కన్వీనర్‌గా ఉన్న ఎం.సింహగిరి సంతకంతో మెమోరాండం సమర్పణకు నిర్ణయించారు. నారాయణ మంత్రానికి అంగీకరించిన అందరూ ఆ విధంగా కానిచ్చారు. అత్యంత సంతోషంగా అందరూ కలిసి కేంద్రమంత్రులు వీరేంద్రకుమార్, రామ్మోహన్‌నాయుడులకు మెమోరాండలను సమర్పించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిష్టకరణ కులస్తులకు విధిగా ఓబీసీ సాధించగలమన్న ఆత్మవిశ్వాసం పెరిగింది.




తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆముదాల వలస మండలం తొగరం గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**– సత్యంన్యూస్, ఆమదాలవలస**


ఉగాది శుభాకాంక్షలు

శ్రీకాకుళం జిల్లాలో 2003 నుంచి ISI గుర్తింపుతో నడుపబడుతున్న ఏకైక మినరల్ వాటర్‌ప్లాంట్. మా వద్ద 20 లీటర్ల క్యాన్లు, 5 లీటర్, 2 లీటర్, 1 లీటర్, 500 ఎంఎల్, 250 ఎంఎల్ పెట్‌బాటిల్స్ మరియు వాటర్‌ప్యాకెట్లు లభించును.

ఈ విశ్వావసు నామ సంవత్సరం మధురమైన అనుభూతులను అందించాలని కోరుకుంటూ.. అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

PH7

మండవిల్లి స్వామి శ్రీనివాస్ గుప్త
మేనేజింగ్ పార్టనర్
ఆదిత్య మినరల్స్
అరసవల్లి, శ్రీకాకుళం,
సెల్: 92466 33763



శ్రీకాకుళం జిల్లా ప్రజలకు శుభవార్త

ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీవైద్య నిపుణులు

తేది: 5-4-2025 శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా చూడబడును.

డా॥ బొడ్డేపల్లి మీనాక్షి M.B.B.S., DGO
ప్రసూతి మరియు స్త్రీ వైద్యనిపుణులు

హిమోగ్లోబిన్, షుగర్ టెస్టులు ఉచితంగా చేయబడును.
అవసరమైనచో థైరాయిడ్ టెస్ట్ 50% రాయితీతో చేయబడును.
ఉచితంగా ఓపీ చూడబడును. ఈ అవకాశం ఈ ఒక్కరోజు మాత్రమే.

తేది: 5-4-2025 శనివారం
ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు

-: ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోవలెను :-

శ్రీ వైష్ణవి గణేష్ డాక్టర్స్ ప్లాజా
డే & నైట్ జంక్షన్, పెట్రోల్ బంకు ఎదురుగా,
సత్య లాడ్జి ప్రక్కన, శ్రీకాకుళం, సెల్: 99854 69073,
98661 68604, 70755 18604


# కార్పొరేట్ దెబ్బ.. సిక్కోలు అబ్బా!




మూతపడిన నారాయణ–నారాయణి హోటల్

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్న ఆఫర్ల ముందు సిక్కోలు వ్యాపారి వెలవెలబోతున్నాడు. వెరసి ఒక దశాబ్దంగా ఇక్కడ వ్యాపారాలు జరగడంలేదు. సొమ్మంతా కార్పొరేట్లు, శ్రీకాకుళంలో ఎవరినో ముంచేసి బడాబాబులుగా చెలామణీ అవుతున్న వ్యాపారుల వద్ద మాత్రమే ఉంది. సగటు సిక్కోలు వ్యాపారికి టర్నోవర్ లేకపోవడంతో మనీ ఇక్కడ చెలామణీలో ఉండటం లేదు. మరోవైపు సిక్కోలు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. దాని ప్రభావం అన్ని రంగాలపైనా పడింది. ఎందుకు పెరిగిందో తెలీదు గానీ ఉవ్వెత్తున ఎగసిన రియల్‌ఎస్టేట్ రంగం కూడా ఇప్పుడు పడుకుంది. కారణం.. సిక్కోలు వ్యాపారి దగ్గరు డబ్బులు లేవు. డబ్బులున్న కార్పొరేట్ బాబులు రోజువారీ వ్యాపారంలో వచ్చిన లాభాలను రాష్ట్రాలు దాటించేస్తున్నారు. దీంతో శ్రీకాకుళంలో సంప్రదాయ వ్యాపారాలన్నీ పడుకున్నాయి. చివరకు చేసేదిలేక సిక్కోలులో ఇన్నాళ్లూ వ్యాపారాలు నిర్వహించినవారు తమ షాపులను అమ్మేయడమో, ఎత్తేయడమో చేస్తున్నారు. ఎప్పుడైతే కార్పొరేట్ సంస్థలు నగరంలో అడుగుపెట్టాయో ఇక్కడ స్థలాలు, షాపులు ఉన్నవారు అమాంతంగా అద్దెలు పెంచేశారు. ఎంతయినా ఇవ్వడానికి కార్పొరేట్లు ముందుకు రావడంతో సగటు సిక్కోలు వ్యాపారి ఆ స్థాయిలో అద్దెలు చెల్లించలేక, కార్పొరేట్ పోటీని తట్టుకోలేక చేతులెత్తేస్తున్నాడు.

### మూతపడుతున్న షాపులు

శ్రీకాకుళంలో ఒకప్పుడు వస్త్ర వ్యాపారానికి కేరాఫ్ అడ్రస్ అయిన నెహ్రూ రోడ్డులో 18 షాపులు గత కొన్నాళ్లుగా తెరవడంలేదు. మిగిలిన దుకాణాల్లో స్టాఫ్‌ను తీసేసి కేవలం షాపు యజమానితో పాటు మరో కుటుంబ సభ్యుడ్ని పెట్టుకొని నెట్టుకొస్తున్నారు. ఎందుకంటే జీటీ రోడ్డులో కార్పొరేట్ వస్త్రదుకాణాలు వచ్చేశాయి. వీటి మధ్య కూడా ఎంత పోటీ ఉందంటే.. వచ్చిన కొత్తలో తెగ వ్యాపారం చేసిన ఆర్‌కే స్టోర్స్ కూడా గత రెండు సంక్రాంతులకు ఆశించిన స్థాయిలో వ్యాపారం చేయలేక భవిష్యత్తు ఏమిటన్న ఆలోచనలో పడింది. ప్రతి ఏటా ఏదో ఒక కార్పొరేట్ వస్త్ర దుకాణం జీటీ రోడ్డులో ఏర్పాటవుతోంది. ఈ సంక్రాంతికి ఎస్‌ఆర్ షాపింగ్‌మాల్ కల్యాణి పేరుతో మరో బట్టల షాపును అదే రోడ్డులో తెరిస్తే, సీఎంఆర్ షాపింగ్ మాల్ జీటీ రోడ్డుకు షిఫ్ట్ అయింది. ఒకప్పుడు సిక్కోలు ప్రజల సొంత దుకాణాల్లా ఉండే హ్యాపీ షాపింగ్‌మాల్, సిటీ సెంట్రల్‌లు వ్యాపారాలు లేక దిక్కులు చూస్తున్నాయి. ఇందులో హ్యాపీ షాపింగ్‌మాల్‌ను ఈ నెల 31తో ఎత్తేస్తున్నారు. ఎవరైనా అద్దెకొస్తే అదే పదివేలంటూ క్లియరెన్స్ స్టాక్ బోర్డు పెట్టారు. చందన, బొమ్మన బ్రదర్స్ లాంటి సంస్థలే ఇక్కడ కార్పొరేట్ దెబ్బను తట్టుకోలేకపోయాయి. ఆ తర్వాత వచ్చిన జేకే శారీమందిర్‌ది కూడా ఇదే పరిస్థితి. ఇప్పుడు మళ్లీ శ్రీకాకుళంలో అడుగు పెట్టాలని జేకే సంస్థ చూస్తున్నా అద్దెలు తట్టుకోగలమా? అన్న ఆలోచనలో ఉన్నారంటే ఏ స్థాయి కార్పొరేట్లు నగరంలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.

### వస్త్ర దుకాణాలో పోయి బంగారం షాపులొచ్చె!

ఒకప్పుడు నెహ్రూ రోడ్డు, జీటీ రోడ్డు వస్త్ర దుకాణాలకు కేరాఫ్ అడ్రస్. ఇప్పుడవి బంగారం షాపులకు అడ్డాగా మారాయి. దీంతో సంప్రదాయ బంగారు వర్తకులంతా నష్టపోతున్నారని చెప్పలేం గానీ వ్యాపారాలు లేక విలవిలలాడుతున్నారు. నగరంలో ఒక్క ఖజానా జ్యూయలరీయే రోజుకు రెండు కేజీల బంగారం లేదా ఆభరణాలు అమ్ముతుంది. ఈ సొమ్మంతా శ్రీకాకుళంలో చెలామణీలో ఉండదు.. ఆ షోరూం వల్ల మన జిల్లాలో కొందరికి ఉద్యోగాలు వచ్చాయని సంతోషపడటం తప్ప ఉపయోగం లేదు. రిలయన్స్, జుడియో సంస్థలు దేశంలో ఇద్దరు కుబేరులవి. వీరు సంపాదించే సొమ్ము కూడా ఇక్కడ చెలామణీలో ఉండదు. ఇక వ్యాపారాలేం చేస్తామని గతంలో షాపులు నిర్మించుకున్నవారు అద్దెలకిచ్చేసి వెళ్లిపోతున్నారు. ఇందులో భాగంగానే జీటీ రోడ్డులో ఉన్న పాత నందు–విందు (ప్రస్తుత నారాయణ–నారాయణి) హోటల్‌ను ఎత్తేశారు. ఈ స్థానంలో వస్త్రదుకాణం ఒకటి వస్తుంది. శ్రీకాకుళంలో టిఫిన్ హోటల్ ఎక్కడ? అంటే నేరుగా రిక్షావోడు వీనస్ హోటల్‌కు తీసుకువెళ్లిన జ్ఞాపకాలు జిల్లాలో చాలామందికి ఉన్నాయి. ఒక బొడ్డేపల్లి రాజగోపాలరావు, ఒక తిమ్మరాజు శివరావు, ఒక సర్దారు గౌతు లచ్చన్న, ఒక మజ్జి నారాయణరావుతో పాటు నేటితరం నేతలు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం వంటివారందరూ వీనస్ టిఫిన్ తిననివారు కాదు. జీటీ రోడ్డులో ఇడ్లీలమ్మితే ఏమొస్తుంది? అదే కార్పొరేట్ వాడికి అద్దెకిస్తే లక్షలొస్తాయి. దీనికి తోడు వీనస్ హోటల్ యాజమాన్యంలో అన్నదమ్ములిద్దరూ ఇటీవల కొద్దిరోజుల వ్యవధిలోనే చనిపోవడంతో నడిపే నాథుడు లేక దీన్ని అమ్మేస్తున్నారు. అలాగే వీనస్ యాజమాన్యానికే చెందిన రామలక్ష్మణ థియేటర్ ఎదురుగా ఉన్న గాయత్రి హోటల్ బిల్డింగ్‌ను కూడా అమ్మకానికి పెట్టారు. జీటీ రోడ్డులో వైభవ్ జ్యూయలరీ దగ్గర్నుంచి పీఎంజే వరకు అన్ని కార్పొరేట్ సంస్థలూ బంగారం అమ్మడానికి వచ్చేశాయి. చివరకు జీటీ రోడ్డులో ప్లేస్ లేక పాలకొండ రోడ్డులో డైమండ్లు అమ్ముతామంటూ కిష్న అనే సంస్థ కూడా త్వరలో షోరూమ్ ప్రారంభిస్తుంది. గతంలో ఇక్కడ బొమ్మన బ్రదర్స్, ఆ తర్వాత సిటీ షాపింగ్‌మాల్ పేరుతో వస్త్రాలు అమ్మేవారు. జీటీ రోడ్డులో తేజ పార్లర్ ఎత్తేసిన తర్వాత ఆదిత్య రెస్టారెంట్ పెట్టి ఎత్తేశారు. ఇప్పుడు తాజాగా కళింగ రోడ్డులో కూడా గోదావరి రెస్టారెంట్ భవనంలో గజపతి టిఫిన్స్ అని కొన్నాళ్లు నడిపి, అద్దెలు చెల్లించలేక కొద్ది రోజుల్లో ఎత్తేస్తున్నారు. సిక్కోలు ప్రజలకు అమరావతి హోటల్ ఓ మధుర జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఒకప్పుడు మధుశాల, ఆ తర్వాత అమరావతి ఇప్పుడు చరిత్రలో మాత్రమే ఉంటాయి తప్ప భౌతికంగా మనకు కనపడవు. ఎందుకంటే ఈ భవనాలను కొట్టేసి ఇక్కడ జాయ్ అలుకాస్ అనే బంగారం షాపును పెడుతున్నారు. చివరకు వన్ గ్రామ్ గోల్డ్‌లో కూడా ఇంటర్నేషనల్ బ్రాండ్ షాపులు నగరానికి వచ్చేశాయి. వైభవ్ జ్యూయలరీ కింద ఉన్న వెంకటేశ్వర పార్లర్‌ను కూడా ఎత్తేశారు.



అమరావతి హోటల్‌ను కొట్టేసి కొత్త బంగారం షాపు కోసం జరుగుతున్న నిర్మాణాలు

### హోటళ్లను దెబ్బతీస్తున్న స్ట్రీట్‌ఫుడ్

జీటీ రోడ్డు, పాలకొండ రోడ్డులో సంప్రదాయ వ్యాపారాలు నడపడానికి అవకాశం ఇచ్చే అద్దెలు లేవు. రానున్న రోజుల్లో జీటీ రోడ్డు బంగారం షాపులకు కేరాఫ్ అడ్రస్ అవుతుంది. సూర్య మహల్ జంక్షన్ దగ్గర్నుంచి రామలక్ష్మణ వరకు కార్పొరేట్ వస్త్రదుకాణాలకు అవకాశం ఉంటుంది. ఇక కొన్నేళ్ల క్రితం శ్రీకాకుళం వచ్చిన గుజరాతీలు, రాజస్థానీలు స్థానిక వ్యాపారులను ఎప్పుడో దెబ్బ తీశారు. వీరు చేయని లాభసాటి వ్యాపారమంటూ ఏమీ లేదు. ఇప్పుడు కార్పొరేట్లు వచ్చి ఆ మాత్రం పెట్టుబడి పెట్టగల శ్రీకాకుళం వ్యాపారిని దెబ్బ కొట్టేశారు. ఇక హోటల్ ఫీల్డ్‌కు వచ్చేసరికి బాహుబలిని కట్టప్ప పొడిచినట్టు లక్షల్లో అద్దెలు, ప్రభుత్వ నియమనిబంధనలు పాటిస్తూ హోటల్ నడుపుతున్నవారిని రోడ్డు మీద ఎటువంటి ఆంక్షలూ లేకుండా పార్లర్లు, టిఫిన్ సెంటర్లు నడుపుతున్నవారు దెబ్బకొట్టేశారు. ఇన్ని ప్రతికూలతల మధ్య ఉగాది, సంక్రాంతి వ్యాపారాలు సిక్కోలు వ్యాపారికి ఎలా జరుగుతుంది?




అమ్మకానికి సిద్ధంగా ఉన్న వీనస్ హోటల్










# ఆసుపత్రి సిబ్బందిపై అసహనం

(సత్యంన్యూస్, కొత్తూరు)

కొత్తూరు సామాజిక ఆసుపత్రి సిబ్బంది పనితీరు పట్ల ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అసహనం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసు పత్రిలో రికార్డులు నిర్వహణ లోపం ఉన్నట్టుగా గుర్తించారు. వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదే శించారు. రికారుడ్‌లో ఉండే మందులకు, అందుబాటులో ఉండే మందులకు వ్యత్యాసాన్ని గుర్తించారు. ఆసుపత్రికి అవ సరమైన నిధులను సమకూరుస్తానని వైద్య అధికారి ధర్మాన కిషోర్‌కి తెలియజేశారు. రోగుల నుండి హాస్పిటల్లో ఉండే పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లోతుగెడ్డ తులసి వరప్రసాద్, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు






తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలో 15, 20వ డివిజన్లలో పార్టీ కార్యకర్తలను సన్మానించారు. ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందిస్తున్న సీనియర్లను ఒక వేదిక మీదకు తెచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హస్తకళల మాజీ డైరెక్టర్ తిరుమలరావు సేవలను టీడీపీ నాయకులు నందు, దేవెళ్ల విస్సు తదితరులు కొనియాడారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

# ఏప్రిల్ 1 నుండి పార్కింగ్ వసూళ్లపై నియంత్రణ




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పలు షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు వద్ద వసూలు చేస్తున్న పార్కింగ్ రుసుము చట్టరీత్యా నేరమని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ తెలిపింది. వ్యవస్థాపకులైన వికాస్ పాండే చేస్తున్న న్యాయ పోరాటానికి అపూర్వ విజయం, న్యాయస్థానం ద్వారా లభించడం ఎంతో ఆనందదాయకమని, ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరమని, ప్రజలపై షాపింగ్ మాల్స్ వద్ద వసూలు చేస్తున్న అదనపు రుసుము భారం తగ్గించడంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ బృందం పోరాటం చేసి ఎట్టకేలకు విజయం సాధించిందని, ఇదే అంశంపై శ్రీకాకుళం జిల్లా టీం సభ్యులు జిల్లా కంజూమర్ రైట్స్ జడ్జి చిరంజీవిని కలిసి జీవోను శనివారం అందజేశారు. జిల్లా జడ్జి చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారుడి హక్కుల కోసం, ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. దానికి అవగాహన సదస్సులు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేయాలని, ప్రజలకు అవగాహన పెంచేందుకు తనవంతు సహకారమందిస్తానని ఈ సందర్భంగా వికాస్‌పాండే టీమ్‌ని అభినందించారు. వాణిజ్య సంస్థలు మల్టీప్లెక్స్‌లలో పార్కింగ్ రుసుమును యాజమాన్యాలు బయటివ్యక్తుల నుండి వసూలు చేయడం, ప్రజాప్రయోజనాల దృష్ట్యా చేయరాదని ఏపీ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసిందని కంజుమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే స్పష్టం చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్ 44 ప్రకారం ఈ ఏడాది మార్చి 24న జారీ చేసిన జీవోలో గతంలో జారీ చేసిన 2017 మార్చ్ 28న జీవో ఎంఎస్ నెంబర్ 119 ను అమలు చేయాలని, రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులను కోరుతూ వినతి పత్రం సమర్పించగా, రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు జీవో అమలుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మోడలింగ్ బిల్డింగ్ బై లాస్ 2016 ఆధారంగా రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్యకలాపాలకు వర్తించే ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్ 2017 ను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. వాహనాల పార్కింగ్ వ్యవధి ఏ వ్యక్తి నుండి పార్కింగ్ ఫీజు రుసుము వసూలు చేయబడదన్నారు. 30 నిమిషాల తర్వాత ఆపైన ఒక గంట వరకు వాహనం పార్క్ చేసిన వ్యక్తికి ఎంత బిల్లు ఇస్తే, అది కూడా ఉచితమని, ఒక గంట పైన సంబంధిత మాల్ లేదా మల్టీప్లెక్స్‌లలో షాపింగ్ చేసినట్లు రుజువు చూపించకపోతే పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చన్నారు. ఈ ఆదేశాలు ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో జాతీయ కంజూమర్ రైట్స్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్ దన్నాన మదన్, యస్.లక్ష్మీపతి, సత్యవరపు లక్షన్, మజ్జిసుమన్, తంగి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





































Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.